# February - 2022



ప్రొద్దు తిరుగుడులో సస్యరక్షణపై సూచనలిస్తున్న వ్యవసాయశాస్త్రవేత్త డా.ఎస్.శ్రీనివాసులు

## సమగ్ర సస్యరక్షణతో దిగుబడులు సాధ్యం

ఎం.కొత్తూరు(నగరి), న్యూస్‌టుడే: జాతీయ ఆహార భద్రతా పథకం ద్వారా మండలంలో ప్రొద్దుతిరుగుడు సామూహిక సాగు ప్రదర్శన క్షేత్రాలను ఏర్పాటు చేసినట్లు రాస్ కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త డా. ఎస్.శ్రీనివాసులు తెలిపారు. ఎం.కొత్తూరులో మంగళవారం నిర్వహించిన ప్రత్యేక శిక్షణ శిబిరంలో ఆయన మాట్లాడుతూ ప్రొద్దుతిరుగుడు పంటలో సమగ్ర సస్యరక్షణ పద్ధతులు పాటించడంతో దిగుబడి సాధ్యమన్నారు. భూసార పరీక్షా పత్రాలను రైతులకు అందించారు. మండల వ్యవసాయాధికారి యామిని, వ్యవసాయ శాస్త్రవేత్తలు రాముకుమార్, ఎంపీటీసీ సభ్యుడు ఢిల్లీ బాబు, సర్పంచి నరసింహులు, రైతులు పాల్గొన్నారు.

02-Feb-22 ▾ | Page 06 ▾

## యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు

మన్నసముద్రం(ఏర్పేడు): యాజమాన్య పద్ధతులతో వరి సాగు చేయడంతో అధిక దిగుబడులను సాధించవచ్చునని కేవీకే శాస్త్రవేత్త శ్రీనివాసులు తెలిపారు. రాస్‌కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో మండలంలోని మన్నసముద్రంలో వరి సాగుపై గురువారం రైతులకు అవగాహన కల్పించారు. ప్రస్తుతం పిలకదశ నుంచి వెన్నుదశ వరకు వరి పటలు ఉండటంతో ఆకుముడత, అగ్గి, పొట్టకుళ్లు తెగుళ్లు ఆశిస్తాయన్నారు. దీని నివారణకు లీటరు నీటికి రెండు మి.లీ. హెక్సాకొనజోల్‌ను కలిపి పిచికారీ చేయాలన్నారు. సూక్ష్మధాతు లోపాలను గుర్తించి తగు నివారణ చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాముకుమార్, నాగార్జునరెడ్డి, రైతులు పాల్గొన్నారు.



రైతులకు అవగాహన కల్పిస్తున్న రాస్ కృషి విజ్ఞానకేంద్రం అధికారులు

04-Feb-22 ▾ | Page 06 ▾

## సస్యరక్షణతో తెగుళ్ల నివారణ



చిందేపల్లెలో పొలంబడి నిర్వహిస్తున్న శ్రీనివాసులు

ఏర్పేడు: వరి, వేరుశనగ పంటల్లో సస్య రక్షణతో తెగుళ్లు నివారించవచ్చని రాస్ కేవీకే సీనియర్ శాస్త్రవేత్త శ్రీనివాసులు అన్నారు. సోమవారం మండలంలోని చిందేపల్లె, శ్రీనివాసపురం, ముసలిపేడు, కందాడు, కుక్కలవారికండ్రిగ గ్రామాల్లో వరి, వేరుశనగ పంటల్లో పొలంబడి నిర్వహించారు. వరిలో సుడిదోమలు, అగ్గితెగులు నివారణకు తీసుకోవాల్సిన చర్యలను తెలియజేశారు. రసాయన ఎరువులు, పురుగుల మందుల వాడకాన్ని తగ్గించాలని సూచించారు. కార్యక్రమంలో ఎఫ్‌టీసీ డీడీఏ మల్లికార్జున, శ్రీకాళహస్తి ఏడీఏ మనోహర్, ఎఫ్‌టీసీ ఏఓ శశికళ, ఏఓ షణ్ముగం, వీహెచ్‌ఏ చంద్రయ్య, రైతులు పాల్గొన్నారు.

## లక్ష్య సాధనకు శ్రమించాలి

సాక్షి Tue, 15 February 2022 https://epaper.sakshi.com/

# యాజమాన్య పద్ధతులు పాటించాలి

వెదురుకుప్పం : పశుగ్రాసం సాగులో యాజమాన్య పద్ధతులు అవలంబించాలని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త శ్రీనివాసులు చెప్పారు. శుక్రవారం మండలంలోని చవనపల్లె, పెరుమాళ్లపల్లె గ్రామాల్లోని రైతులకు పశుగ్రాసం పెంపకంలో తీసుకోవాల్సిన పద్ధతులపై శిక్షణ, అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ కో.ఎఫ్ఎస్-31 రకం జొన్నలో మంచి పోషకాలు, మాంసకృత్తులు ఉంటాయన్నారు. ఏఓ విజయభాస్కర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇస్తున్న విత్తనం ఎకరాకు 2 కిలోలు సరిపోతుందని చెప్పారు. ఇది మూడేళ్ల పాటు ఉండి, 180 నుంచి 190 టన్నుల గడ్డి వస్తుందన్నారు. కేవీకే శాస్త్రవేత్త పద్మజ మాట్లాడుతూ మల్బరీ, పట్టు సాగులో అధునాతన పద్ధతులు, మెళకువలపై అవగాహన పెంచుకోవాలని చెప్పారు. అనంతరం రైతులకు జొన్న విత్తనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త రాంకుమార్, పశుసంపద్ధక శాఖాధికారి నాగేంద్ర, వ్యవసాయ సహాయకుడు ఈశ్వరరెడ్డి, పాల్గొన్నారు.



విత్తనాలు అందజేస్తున్న కేవీకే శాస్త్రవేత్త శ్రీనివాసులు

## ఔషధ మొక్కల పెంపకం లాభదాయకం

రేణిగుంట: రైతులు ఔషధ మొక్కలు పెంపకం సాగు చేయడం లాభదాయకమని రాస్ ప్రధాన కార్యదర్శి వెంకటరత్నం అన్నారు. ఔషధ మొక్కల సాగుపై బుధవారం రాస్ కేవీకే కార్యాలయంలో రైతులకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం రసాయనిక మందుల అవశేషాలు లేకుండా మంచి నాణ్యత కలిగిన పంట ఉత్పత్తి ఉన్నప్పుడే ట్రేడర్లు అధిక ధరలకు కొనుగోలు చేసే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో రాస్ కేవీకే సీనియర్ శ్రీనివాసులు, పలువురు శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటరత్నం

సాక్షి Thu, 17 February 2022 https://epaper.sakshi.com/c/66291443

## పెసరలో క్షేత్ర దినోత్సవం



రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్త

నింద్ర: మండలంలోని మంగళగిరి కండ్రిగలో బుధవారం తిరుపతికి చెందిన రాస్ కేవీకే బృందం పెసల పంటలో క్షేత్ర దినోత్సవం నిర్వహించింది. పెసర సాగులో రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలు, ఎరువుల యాజమాన్యం, సస్యరక్షణ ఇత్యాది అంశాలపై శాస్త్రవేత్త శ్రీనివాసులు అవగాహన కల్పించారు. మండల వ్యవసాయాధికారి మురళీకృష్ణ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి చిత్తూరు Thu, 24 February 2022
https://epaper.sakshi.com/c/66432108

## చెరకు సాగుపై అవగాహన

నింద్ర: మంగళగిరి కండ్రిగలో మంగళవారం తిరుపతి రాస్ కృషి విజ్ఞాన కేంద్రం చెరకు పంటలో ఎరువుల యాజమాన్యంపై రైతులకు అవగాహన కల్పించింది. శాస్త్రవేత్త శ్రీనివాసులు మాట్లాడారు.

సాక్షి చిత్తూరు Wed, 09 February 2022
https://epaper.sakshi

## ఖరీఫ్ ప్రణాళికలను సిద్ధం చేయండి




మాట్లాడుతున్న వ్యవసాయశాఖ జేడీ దొరసాని

చిత్తూరు అగ్రికల్చర్: రానున్న ఖరీఫ్ సీజన్‌కు ప్రణాళికలను సిద్ధం చేయాలని వ్యవసాయశాఖ జేడీ దొరసాని ఆదేశించారు. శనివారం స్థానిక వ్యవసాయశాఖ కార్యాలయంలో జిల్లా వనరుల కేంద్రం (డీఆర్‌సీ) ఆధ్వర్యంలో సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. శాస్త్రవేత్తల సూచనల మేరకు పంటల్లో చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. పంట మార్పిడి ద్వారా దిగుబడులు పెంచవచ్చని తెలిపారు. ఖరీఫ్ సీజన్‌కు రైతులకు అందించాల్సిన విత్తనాల అంచనాలు పూర్తి చేయాలన్నారు. శాస్త్రవేత్త శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖ ఏడీఏలు, ఏఓలు పాల్గొన్నారు.

సాక్షి చిత్తూరు Sun, 27 February 2022
https://epaper.sakshi.com/c/66525595

## పట్టు రైతులకు సాగుపై అవగాహన అవసరం



**వెదురుకుప్పం, ఫిబ్రవరి26 (ప్రభన్యూస్) :** తిరుపతి రాస్ కృషి విజ్ఞాన కేంద్రము బృందం సభ్యులు వెదురుకుప్పం మండలం సంబాల పల్లి గ్రామము నందు శనివారం పట్టు రైతుల మల్బరీ తోటలను సందర్శించి రైతులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి మరియు చీడపీడలు కొరకు వారు ఆచరిస్తున్న పద్ధతులను తెలుసుకున్నారు. పట్టు రైతులు నాణ్యమైన అధిక దిగుబడికి ఆచరించవలసిన యాజమాన్య పద్ధతుల గురించి తెలియజేసి మల్బరీలో చీడపీడల నివారణకు వేప నూనె, ఇంటర్ ప్రీడ్ అనే మందును వన్ పాయింట్ ఫైవ్ ఎంఎల్ ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారి పిచికారి చేయాలని ఇరవై రోజుల తరువాత ఆకును పురుగులకు వినియోగించాలని ప్రయోగాత్మకంగా ప్రదర్శిత క్షేత్రంలో కృషి విజ్ఞాన కేంద్రం పట్టు శాస్త్రవేత్త పద్మజ తెలియజేశారు. అనంతరం కృషివిజ్ఞాన కేంద్రసీనియర్‌సైంటిస్ట్ మరియు హెడ్ కెవికె ద్వారా వారు వెదురుకుప్పం మండలం లో చేపడుతున్న వివిధ కార్యక్రమాల గురించి తెలియజేసి రైతులు వరిలో, మిరపలో ఎదుర్కొంటున్న సమస్యలకు వారి సందేహాలకు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ శాస్త్రవేత్త రామ్ కుమార్, పట్టు రైతులు పాల్గొన్నారు.

ABN ఆంధ్రజ్యోతి

## ఆధునిక పద్ధతులతో అధిక దిగుబడులు



సమావేశంలో ప్రసంగిస్తున్న రాజశేఖర్

రేణిగుంట, ఫిబ్రవరి 21: పంటల సాగులో ఆధునిక పద్ధతులు వినియోగించడం ద్వారా రైతులు అధిక దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయ శాస్త్రవేత్త పి.రాజశేఖర్ పేర్కొన్నారు. మండలంలోని కరకంబాడి వద్ద ఉన్న కేవీకేలో శాస్త్రీయ సలహామండలి సమావేశం జరిగింది. సమావేశంలో శాస్త్రవేత్తలు శ్రీనివాసులు, గోపీకృష్ణ, ఆర్.నాగరాజు, సి.రమణ, హేమంత కుమార్, తిరుమలరెడ్డి, అరుణ, శశికళ, పుష్పాంజలి, భారతి పాల్గొన్నారు

Date : 22/02/2022 EditionName : Chittoor PageNo : 6

## నూతన సాగు పద్ధతులతో అధిక దిగుబడులు

**రేణిగుంట:** నూతన సాగు విధానాలను అవలంబిస్తే అధిక దిగుబడులు పొందవచ్చని తిరుపతి రైతు పరిశోధన స్థానం సహ సంచాలకులు డాక్టర్ పి.రాజశేఖర్ అన్నారు. కరకంబాడి వనస్థలిలోని రాస్ కృషి విజ్ఞాన కేంద్రంలో సోమవారం వార్షిక ప్రగతి నివేదిక, 2022-23 సంవత్సరానికి చేపట్టబోయే కార్యక్రమాల ప్రణాళికలపై సదస్సు కేవీకే ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించారు. వ్యవసాయానికి సంబంధించి పలు అంశాలపై చర్చించారు. గుంటూరు లాం కేవీకే ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ గోపికృష్ణ, తిరుపతి నిమ్మ, చీనీ పరిశోధన స్థానం హెడ్ డాక్టర్ నాగరాజు, ప్రాంతీయ వ్యవసాయక పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు రమణ, హేమంత్‌కుమార్, తిరుమలరెడ్డి, పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ అరుణ, సునీత, వ్యవసాయాధికారులు శ్రీనివాసులు, శశికళ, పుష్పాంజలి పాల్గొన్నారు.

సాక్షి చిత్తూరు Tue, 22 February 2022
https://epaper.sakshi.com/c/66389673